**కథ**

"జయా: జయా!" అంటూ హడావుడిగా బయట స్కూటర్ స్టాండ్ వేసిలోనికి వచ్చాడు ఆమె భర్త ఆనందరావు.

"ఆ! వస్తున్నా"అని లోపల వంటగదిలో నుండి

# 'జయానందలహరి'

జయ గొంతు వినిపించింది.

కె.వి రాజు


"అర్జంటుగా రావాలి" అని మరోసారి గట్టిగా పిలిచి ఆనందరావు హుషారుగా హాల్లో అటూ యిటూ పచార్లు చేయసాగారు.

ఈ సమయంలో అతని మానసిక పరిస్థితి చాల ఉత్సాహభరితంగా ఉంది. అందుకు కారణం లేకపోలేదు. ఎన్నాళ్ల నుండో రావలసిన అరియర్స్ ఈ వేళ చేతికందాయి. అనుకోకుండా వచ్చిన అదృష్టాన్ని అతను దాచుకోలేక పోతు న్నాడు. ఆఫీస్‌లో స్టాఫ్ అందరికీ స్వీట్లు పంచిపెట్టాడు. ఆఫీసు వదలగానే ఆ దారినే బజారుకు వెళ్లి భార్య కోసం ఒక మంచి షిఫాన్ శిల్కు చీర అదే రంగు బ్లౌజ్‌పీస్ తీసుకున్నాడు. తనకు మంచి ఖరీదయిన రెండు జతల పాలిష్టర్ బట్టలు కొనుక్కున్నాడు. పిలలు ముగ్గురికీ రెడీమేడ్ షాపులో రెండేసి జతల బట్టలు తీసుకున్నాడు. నాలుగు అయిదు రకాల వెరైటీ స్వీట్స్, హాట్స్ ప్యాక్ చేయించాడు. పూల అంగడికి వెళ్లి అన్నిరకాల పూలూ దండిగా కట్టించాడు. మనసులో చిన్న ఆలోచన తళుక్కుమని మెరిసి చిర్నవ్వు తెచ్చుకుని పెర్‌ఫ్యూమ్స్ అమ్మే షాపుకు వెళ్లి ఎంచి ఎంచి మరీ 'కునేగా మరి కొళుందు' సెంటు సీసా కొని, దాన్ని భద్రంగా జేబులో దాచుకుని, కొన్నవన్నీ పట్టుకుని స్కూట రెక్కి హుషారుగా ఈలవేసుకుంటూ ఇంటికి చక్కావచ్చాడు.

చీర చెంగుతో చేతులు తుడుచుకుంటూ జయ హాల్లోకి వచ్చింది. భర్త వంక చూసింది. రోజు కంటె ఆమె భర్త తన కంటికి విభిన్నంగా కనబడుతున్నాడు. ముఖంన్నిండా చెమటోడ్చుకుంటూ ఈసురోమంటూ వచ్చి ఒక కప్పు కాఫీ త్రాగితేగాని రిలాక్స్ గాని భర్తలో అనూహ్యమయిన మార్పుకు ఆమె ఆశ్చర్యపడుతుండగా ఆనందరావు ఆమె దగ్గరకంటా వచ్చి 'జయా! ఒక గుడ్ న్యూస్' అన్నాడు.

'ఏమిటి విశేషం' అంది జయ నవ్వుతూ...

'చూడు! నీ కోసం ఏం తెచ్చానో' అంటూ అంతవరకూ దాచి ఉంచి తను తెచ్చిన సరంజామా అంతా ఆమెకు చూపించి 'ఇదీ విశేషం' అన్నాడు ఆమె బుగ్గ మీద చిటికవేస్తూ జయ ఆనందరావు



ముఖం వంక సూటిగా చూసింది ఎటువంటి రెస్పాన్స్ వస్తుందోనని ఆనందరావు ఆమె ముఖకవళికలను కనిపెడుతున్నాడు.

జయ భర్త తెచ్చిన వాటి వంకచూస్తూ... ఇవన్నీకొనడానికి అంత డబ్బు ఎక్కడిది? ఎలా వచ్చింది? ఏ సందర్భమూ లేకుండా ఇవన్నీ ఎందుకు కొన్నారు? అని ఎదురు ప్రశ్నలు వేసింది.

'నీతో చెబుతూ ఉండేవాడిని కదా! గత రెండేళ్లుగా నాకు రావలసిన అరియర్స్ సుమారుగా పదిహేను



వేల వరకూ వచ్చాయి. ఆ సంతోషంలో ఇవన్నీ కొన్నాను' అన్నాడు ఆనందరావు.

ఆనందరాము మాటలకు జయ ఎగిరిగంతేయలేదు సరికదా!

'అసలు మీకేమయినా మతి ఉందా లేదా' అని అడిగింది.

ఆనందరాము ముఖం పాలిపోయింది. తను తెచ్చినవన్నీ చూసి, చూడగానే తన భార్య బోలెడంత సంబర పడిపోతుందని అనుకున్నాడు గాని కథ ఇలా అడ్డం తిరుగుతుందని ఊహించలేకపోయాడు.

'దండగమారి ఖర్చులన్నీ చేసుకొస్తుంటారు. ఇది మీకు బాగా అలవాటయిపోయింది. ఎన్నిసార్లు మీకు చెప్పాను. నాకు చీరా, గీరా ఏమీవద్దు. తిరిగి ఇచ్చేసి డబ్బులు వాపసు తీసుకురండి' అంది నిష్కర్షగా.

ఆనందరావు షాక్ నుండి ఇంకా తేరుకోలేదు. కొద్దిగా తమాయించుకొని 'అదేమిటోయ్! మోజు పడి మూడు వేలుపెట్టి మరీ కొన్నాను. అపుడపుడు అంటూ ఉండేదానివి కదా! షిఫాన్ సిల్కు చీర కొనుక్కోవాలని ఉందీ' అని నిన్ను సర్‌ప్రైజ్ చేద్దామని చెప్పకుండా కొని తెస్తే ఒక్కమాటలో తీసిపారేశావు' అన్నాడు.

వెంటనే జయ అన్నది మీతో లక్షసార్లు చెప్పాను నాతో చెప్పనూ చెయ్యకుండా వృధా ఖర్చులు పెట్టొద్దని ఎప్పుడో అన్నమాట పట్టుకుని ఇప్పుడే కొంప మునిగిపోయిందని తేవాలి? పై పెచ్చు ఈ స్వీట్సూ హాట్సే ఏమిటి? కొత్తగా శోభనం గదిలో అలంకరించుకోవడానికి తెచ్చినట్టు ఇన్ని డబ్బులు తగలెసి అన్నిరకాల పువ్వులేమిటి? అసలు మీకు ఆలోచన అంటూ తోచదటండీ! అయినా నాకు తెలియక అడుగుతాను. అవాంబాపతు ,వీటన్నింటికీ ఎంత యిందేమి?' అంది

'ఎనిమిదివేలు' అన్నాడు ఆనందరావు తలొంచుకుని

'అసలు మీకు పెళ్లాం, అంటూ ఒక్కతేనా' ఇంకా పిల్లలు' బాధ్యతలంటూ ఏమీలేవా? అంది జయ

ఆనందరావుకు పౌరుషం వచ్చింది సవాలక్ష బాధ్యతలుంటాయి. పిల్లలు అందరికీ ఉంటారు. అందుకని వచ్చిన అవకాశాన్ని ఆనందాన్ని వదులుకోమం టావా' అన్నాడు.

'ఈ షిఫాన్ సిల్కు చీరలూ, పాలిస్టర్ బట్టలూ, స్వీట్సూ హాట్సూ, పూలు పండ్లూ ఇవన్నీ లేకుంటే మీ ఆనందానికి అంతరాయం కలుగుతున్నదా' అన్నది జయ

ఆనందరావు జయ మాటలకు లొంగిపోదలుచుకోలేదు. అందుకే అన్నాడు

'ఇంత డొంక తిరుగుడెందుకు? నాకు తేవాలని పించింది తెచ్చాను. నీకెందుకు ఇష్టం లేదో చెప్పొచ్చుగా' అన్నాడు.

ఈ యింట్లో ఉంటున్నది మనం ఇద్దరిమేనా? ఇంకెవరయినా ఉన్నారా?' అంది జయ.

'వాళ్ల కోసం కూడా బట్టలు తెచ్చాను కదా?' అన్నాడు ఆనందరావు

'ఏ పండక్కో పబ్బానికో తేవాల్సింది. వాళ్లకు మాత్రం అంత అవసరం ఏమొచ్చింది! ఇంకా తీర్చవలసిన ఎక్కడ బాకీలు అక్కడే ఉన్నాయి. అసలా విషయం గుర్తుందా మీకు' అంది జయ.

'ఉంటే ఏం చేయమంటావు' అన్నాడు ఆనందరావు

'అసలు బాకీలు ఉన్నట్లు గుర్తుందా మీకు అని అడుగుతున్నాను. తిరిగి నన్నాళ్లు ఇష్టమొచ్చినట్టు తిరిగారు. ఖర్చు పెట్టవలసినంత అవసరంలేకపోయినా విచ్చలవిడిగా ఖర్చుపెట్టి దొరికిన చోటల్లా అప్పు చేశారు. బాకీల వాళ్లు వచ్చి నిలదీసి అడుగుతున్నారు. వాళ్లకు నేను సమాధానం చెప్పలేకపోతున్నాను. అదీకాక ముగ్గురు పిల్లల తండ్రియి ఉండి నలభై ఏళ్లు దాటిన పెద్దమనిషికి క్రొత్త పెళ్లికొడుకులా ఈ ముచ్చట్లేమిటి? పిల్లలు పెరిగి పెద్దవాళ్లవు తున్నారు. వాళ్లకు చదువులు, ఫీజులు, పుస్తకాలు అదీకాక ఇంట్లో తప్పని అవసరాలు అన్నీ మర్చిపోయి తగుదునమ్మా' అని డబ్బు విచ్చల విడిగా ఖర్చు చెయ్యడం నాకేం నచ్చలేదు. కావాలంటే మీ బట్టలూ, పిల్లలు బట్టలూ ఉంచుకోండి' నా చీరా, బ్లౌజె వాపస్ చేసి డబ్బు తీసుకురండి' అంది జయ.

'వాళ్లు వాపసు తీసుకోరు. ముందే చెప్పారు. కావాలంటే ఇంకో వెరైటీ మార్చి ఇస్తారు' అన్నాడు ఆనందరావు

'నా కింక ఏ వెరైటీ వద్దు, ఇస్తే వాపసు ఇచ్చి డబ్బు తీసుకురండి. లేదా ఎవరికయినా ధర్మం చేయండి' చస్తే నేను మాత్రం ఆ చీర కట్టుకోను' అంది జయ. కట్టుకోవా!' అన్నాడు ఆనందరావు ఉక్రోషంగా.

అటు సూర్యుడు ఇటు పొడిచినా కట్టుకోను. నా సంగతి మీకు తెలుసుగా' అంటూ రుసరుసలాడుతూ లోనికి వెళ్లిపోయింది.

ఆనందరావుకు పౌరుషం ముంచుకొచ్చింది. భార్య తనను తెగమెచ్చుకుంటుందని ఎంతో మోజుపడి మరీ తీసుకొచ్చాడు. ఎన్నోసార్లు కొనాలి అనుకుంటూనే తాత్సారం చేశాడు. బట్టల కొట్లో కూర్చుని గంటసేపు వెతికితే గాని తనకు నచ్చిన కలర్ సెలక్ట్ చేసుకోవడం కుదరలేదు. జయ అందమైన తెల్లటి శరీరానికి గ్రీన్ కలర్ అయితే నప్పుతుందని. ఆ చీర కట్టుకుని ఆమె తన అద్వితీయమయిన సౌందర్యంతో మెరిసిపోతూ చిరునవ్వుతో తనకెదురుగా వచ్చి చేతులు చాచి తన కౌగిట్లో వాలిపోతుందని ఏవేవో కలలుకన్నాడు.

ఆనందరావుకు ఏడుపొచ్చినంతపనయింది ఒకటా! రెండా! మూడువేల రూపాయలు వాళ్ల ముఖాన కొట్టి మరీ కొన్నాడు. స్వచ్ఛమయిన ఆవునేతితో తయారుచేసిన కరాచీ స్వీట్సు రకానికి ఒక కేజీ చొప్పున నాలుగు వెరైటీలు కరకరలాడే రెండు మూడు రకాల హాట్సూ, అక్షరాలా అరవై రూపాయలు ఖర్చు పెట్టి మల్లెలూ, మరువాలు, గులాబీలు, చేమంతులు, సన్నజాజులు కొని మరీ తెచ్చాడు. జయతో ఇంకా చెప్పలేదు గాని ప్యాంటు జేబులో' కునేగా మరికొళుందు సెంటు బాటిల్ జ్ఞాపకం రాగానే గుండె గుభేల్ మంది.

పిల్లలు ఎదిగివస్తున్న మాట నిజమే. ఒకప్పుడు తనస్థితి మరిచిపోయి దొరికిన చోటల్లా శక్తికి మించిన అప్పులు చేసినమాట నిజమే. ఇంకా యింట్లో సవాలక్ష సమస్యలున్న మాట సమంజసమే! అంతమాత్రాన తన సంతోషాలను, కోరికలనుచంపేసుకుని నలభై ఏళ్ల వయస్సు వచ్చినంత మాత్రాన ఇరవైనాలుగు గంటలూ ఇంటి బాధ్యతలు నెత్తిన వేసుకొని ముద్దూ, ముచ్చట్లూ శాశ్వతంగా చంపేసుకోవాలా?

డామిట్! భార్య వైఖరి ఆనందరావుకేం నచ్చలేదు. అసలు మొదటి నుండి జయ మొండిరకం. ఏ విషయంలో కలిసొచ్చింది

డామిట్! భార్య వైఖరి ఆనందరావుకేం నచ్చలేదు. అసలు మొదటి నుండి జయ మొండిరకం. ఏ విషయంలో కలిసొచ్చింది గనుక. అన్ని విషయాలలోను ఎడ్డెమంటే తెడ్డమనే స్వభావం. తనతో ఇన్నాళ్లు కాపురం చేసికూడా తన మనస్సేమిటో, మనిషి ఎలాంటి వాడో కూడా అర్థం చేసుకోకుండా ఎదురించి మాట్లాడుతున్నది.

గనుక. అన్ని విషయాలలోను ఎడ్డెమంటే తెడ్డమనే స్వభావం. తనతో ఇన్నాళ్లు కాపురం చేసికూడా తన మనస్సేమిటో, మనిషి ఎలాంటి వాడో కూడా అర్థం చేసుకోకుండా ఎదురించి మాట్లాడుతున్నది. ముగ్గురు పిల్లల్ని కన్నది. ఇంటెడు చాకిరీ చేస్తున్నది. ఆమె గార్కి వెనుక నా అన్నవాళ్లు ఎవరూ లేరు కదా అని బాధపడి నెత్తిమీద ఎక్కించుకున్నందుకు, తన మాట మీద వీసమెత్తు గౌరవం అయినా ఉంచకుండా త్రుంచి పారేసింది.

ట్యూషన్ వెళ్లిన పిల్లలు ముగ్గురూ ఆ సమయానికే వచ్చారు. చిరునవ్వుతో చేతులు చాచి దగ్గరకు పిలిచి ముద్దు పెట్టుకునే డాడీ రుసరుస లాడుతున్నాడు. లోనికి వెళ్లి పలుకరించిందే పాపం మమ్మీ మండి పడుతున్నది. కారణం తెలియక ముగ్గురూ ఒకళ్ల ముఖం ఒకరు చూసుకుని వెలవెలబోతున్నారు.

ఆనందరావు హుషారంతా చప్పుగా చల్లారిపోయింది. రాజీ పడడానికి అవకాశం లేని పరిస్థితి. ఏదో విధంగా నచ్చచెబుదామనుకున్నా జయ వినిపించుకునే స్థితిలో లేదు. అందుకు తార్కాణంగా వంటింట్లో గిన్నెలు క్రిందపడి మీదపడి దబదబా చప్పుడవుతున్నాయి. ఇంక లాభం లేదు. శృతి మించి రాగాన పడబోతున్నది.

మొదటి నుండీ జయ మనస్తత్వమే అంత...తనకు నచ్చని పని ఏం చేసినా అంగీకరించదు. ఒకోసారి తనే రాజీకి రావలసిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడుతున్నది. ఇది ఇలా చిరకాలం కొనసాగడం ఆనందరావుకు సుతరామూ ఇష్టం లేదు. తనేం భార్యావిధేయుడు కాదు. చచ్చుదద్దమ్మ అంతకంటే కాదు అలా అనుకొనేసరికి అతనిలో పురుషాధిక్యత తాలూకు పౌరుషం పొడుచుకొచ్చింది. ఏమయినా సరే ఎట్టి పరిస్థితిలోనూ ఇంక ముందు ఆమె ఎదుట తన ఓటమిని ఒప్పుకోరాదని ఒక నిర్ణయానికి వచ్చి వెంటనే ఆమెకోసం తెచ్చిన చీరా, బ్లౌజు తీసుకుని వాపసు చేయడానికి షాపు దగ్గరకు వెళ్లాడు.

షాపు వాడు ససేమిరా చీరవాపసు తీసుకోనన్నాడు.

'ముందే చెప్పాంకదా సార్' కావాలంటే వెరైటీ మార్చి తీసుకోండి అంతేగాని ఎట్టి పరిస్థితిలోనూ డబ్బు వాపసు ఇవ్వం' అని ఖచ్చితంగా చెప్పేశాడు.

ఆనందరావు వాళ్లను బ్రతిమాడసాగాడు...'ఎంతో కొంత తగ్గించి మరీ తీసుకోండి ప్లీజ్' అన్నాడు.

'తగ్గించడం కాదు, తిరిగి ఉచితంగా ఇచ్చిపోతామన్నా తీసుకోం. సారీ ప్లీజ్' అన్నాడు ప్రొప్రయిటరు

ఆనందరావుకు ఏం చేయాలో తోచడం లేదు...అప్పటికే రాత్రి తొమ్మిది గంటలయిపోయింది. వాళ్లు షాపు మూసివేసే ప్రయత్నంలో ఉన్నారు. చేసేదిలేక ఉసూరుమంటూ బయటకొచ్చాడు. కడుపులో ప్రేగులు ఆకలితో నకనకలాడే కొద్దీ జయ మీద కసిపెరిగిపోతున్నది. ఇంటికి వచ్చిన వాడికి గ్రుక్కెడు కాఫీ నీళ్లయినా ఇవ్వకుండా గుక్కతిప్పు కోనివ్వకుండా, దుమ్ము దులిపినట్లు దులిపేసిన జయ మీద ప్రతీకారం తీర్చుకోవాలనే నిర్ణయానికి వచ్చేశాడు.

కేవలం భోజనం కోసం ఇంటికి తిరిగి వెళ్లడం ఆనందరావుకు అవమానకరంగా తోచింది. తనను ఘోరాతి ఘోరంగా పరాభవించిన భార్య చేతివంట తినడానికి ఆనందరావుకు మనస్కరించలేదు.

స్కూటర్‌లో దాచిన డబ్బు ఇంకా బోలెడుంది. ఆ డబ్బు తన స్వార్జితం తన ఇష్టం...తనకెలా ఖర్చుపెట్టుకోవాలని తోస్తే అలా ఖర్చుపెట్టుకుంటాడు. ప్రతీ చిన్న విషయానికి భార్యామణి గారికి సంజాయిషీ చెప్పవలసిన ఖర్మ భర్తగా తనకు ఎంత మాత్రం లేదు.

మనసు దిటవుపరచుకొని సరాసరి స్కూటరును హోటల్ కళింగ ముందు ఆపాడు ఎయిర్ కండిషన్ రూంలోకి వెళ్లి కూర్చున్నాడు..సర్వర్ మెనూ తెచ్చిఇచ్చాడు. చూసి నాలుగయిదు వెరైటీస్ ఆర్డరు ఇచ్చాడు. ఆక్షణంలో కలిగిన అనుభూతి ఆనందరావుకెంతో ఆహ్లాదకరంగా ఉన్నది. ఆర్డర్ ఇచ్చిన పదార్థాలన్నీ తెచ్చి సర్వరు టేబుల్ మీద పెట్టాడు. వినయాతి వినయంగా చేతులు కట్టుకుని నిలబడి 'ఇంకా ఏమన్నా కావాలా సార్' అన్నాడు. జయ కంటే వీడు నయం తన స్టేటస్ గుర్తించి మరీ వినయ విధేయతలు ప్రకటించడం తనకెంతో గర్వకారణంగా ఉంది.

'అవసరం అయితే పిలుస్తాను' అనగానే సర్వర్ శాల్యూట్ కొట్టి వెళ్లిపోయాడు.

ఆనందరావుకు అల్లంతదూరంలో కొత్తగా పెళ్లయిన జంట కాబోలు, కూర్చుని జోకులు వేసుకుంటూ, విరగబడి నవ్వుకుంటూ ఒకళ్ల ఎంగిలి ఒకళ్లు కలబడి మరీ తింటున్నారు. చుట్టు పక్కల మనుషులున్నారన్న ధ్యాసకూడా లేదు వాళ్లకు. ఆ అమ్మాయిని చూడగానే ఆనందరావుకు జయ జ్ఞాపకానికి వచ్చిది. పెళ్లయి పదిహేను సంవత్సరాలయింది. ఏనాడూ తను తినకుండా జయ తనకంటే ముందుగా తిన్న సందర్భం ఒక్కటీ లేదు. అర్ధరాత్రయినా, అపరాత్రి అయినా తన కోసం, తన రాకకోసం కూర్చుని ఉండేది. పిల్లలు సరేసరి డాడీడాడీ అంటూ కలవరిస్తూ ఉంటారు. అందరి కంటే ఆఖరివాడు బుజ్జి తను ఆఫీసు నుండి వచ్చే వరకూ ఎంత ఆలస్యం అయినా గమ్మం దగ్గర తచ్చాడుతూ ఎదురు చూస్తుంటాడు. అంత ఆప్యాయంగా తనరాక కోసం ఎదురు చూసే భార్య పిల్లలను కాదని తన స్వార్థం తాను చూసుకొని. పంచభక్ష్య పరమాన్నాలతో ఒంటరిగా భోజనం చేయడం అన్యాయంగా తోచింది. టేబుల్ మీద ఎదురుగా నోరూరిస్తున్న ఆహారపదార్థాలు తన అసహాయతను చూసి పరిహసిస్తున్నట్టు తోచింది. అవి తనకిపుడు కంటి కింపుగా కనిపిస్తున్నాయి. చుట్టూ ఉన్న వాళ్లు చూస్తే ఏమయినా అనుకుంటారేమోనన్న భయంతో గబగబా తిండి అయిందనిపించుకుని సర్వర్‌కి బిల్లు ఇచ్చి మిగిలిన చిల్లర కూడా తీసుకోకుండా అన్యమనస్కంగా బయటపడ్డాడు.

" కేవలం భోజనం కోసం ఇంటికి తిరిగి వెళ్లడం ఆనందరావుకు అవమానకరంగా తోచింది. తనను ఘోరాతి ఘోరంగా పరాభవించిన భార్య చేతివంట తినడానికి ఆనందరావుకు మనస్కరించలేదు. స్కూటర్‌లో దాచిన డబ్బు ఇంకా బోలెడుంది. ఆ డబ్బు తన స్వార్జితం తన ఇష్టం...తనకెలా ఖర్చుపెట్టుకోవాలని తోస్తే అలా ఖర్చుపెట్టుకుంటాడు. ప్రతీ చిన్న విషయానికి భార్యామణి గారికి సంజాయిషీ చెప్పవలసిన ఖర్మ భర్తగా తనకు ఎంత మాత్రం లేదు."

అనుకున్నంతా అయ్యింది. ఇంటికి వచ్చేసరికి బుజ్జిగాడు ఇంకా నిద్ర పోకుండా కాలుగాలిన పిల్లిలా తచ్చాడు తున్నాడు. తనను చూడగానే 'డాడీ' అంటూ వచ్చి వాటేసుకుని కౌగలించుకుని ముద్దు పెట్టుకున్నాడు. పెద్దమ్మాయి, రెండో వాడు నిద్రనుపక్రమించి చాలా సేపయ్యింది. బుజ్జిగాడికి నచ్చ చెప్పి పడుకోమని ఆనందరావు బట్టలు మార్చుకుని, ఇంకెవరితోనూ పనిలేదన్నట్లుగా జయ గురించి పట్టించుకోకుండా వెళ్లి ఫ్యాన్ స్విచ్ ఆన్ చేసి మంచం మీద వెల్ల కిలా పడుకున్నాడు. కొంచెం సేపటికి జయ వచ్చింది.

'భోజనం వడ్డించాను రండి' అందిముక్తసరిగా

ఆనందరావు ఏం జవాబు చెప్పలేదు.

( సశేషం)